# ...ఆహుతి

## శ్రీమధురబాబు

## రంగ్ ... రంగ్ ... రంగ్

చీకటినీ, నిశ్శబ్దాన్ని చీలుస్తూ దూరంగా చర్చి పదకొండు గంటలు కొట్టింది.

గంట క్రిందట రిక్షాలతో, మనుషులతో, రకరకాల వాహనాలతో గలగలలాడుతూ పెళ్లి పందిరిలా వున్న రోడ్డు, నిర్మానుష్యంగా, నిర్జీవంగా, స్మశానంలా వుంది.

గంట క్రిందట్నుంచీ వెలిగీ వెలగని వీధి దీపపు క్రీనీడల్లో ఓ నీడగా మసలుతున్న రాజమ్మ --

ఆరిన దీపంలా నిశ్చలంగా వుంది.

ఆమె జీవితంలా స్తబ్దంగానూ వుంది.

నడిరేయి చీకటి మాటున రేపటికి గంజినీళ్ళు వెతుక్కుంటున్న నిర్భాగ్యపు స్త్రీని నిశ్శబ్దంగా గమనిస్తున్న సప్తమి చంద్రుడు చిన్నబోయి ఎరుపెక్కిన ముఖం దించుకుని త్వర త్వరగా పడమటికి జారుకుంటున్నాడు. ఉండి వుండి ఒక రిక్షానో, సైకిలో ఒకరిద్దరు మనుషులో నిశ్శబ్దంగా సాగిపోతున్నారు.



నడిరేయి చీకటి ...... రేపటి ఆకలి ......

రాజమ్మ కొనిపెట్టుకున్న పదిహేను పైసల, వాడీ వాడని మల్లెల పరిమళాన్నీ, ఎండి పీక్కుపోతున్న ముఖానికి దట్టంగా కొట్టుకున్న చవకరకం పౌడరు వాసనల్నీ -- గాలి ఈడ్చుకుంటూ మోసుకు పోతూనే వుంది తప్పదన్నట్లుగా..

పెట్టుకున్న పూలలా కొట్టుకున్న పౌడరులా కట్టుకున్న చిరుగుల చీరలా రాజమ్మ కూడా కారు చవక ... డామ్ చీప్ ...

రాజమ్మ గుండెల్లో గుబులు ఊరేతూనే వుంది సమయం గడిచే కొలదీ.

నిన్న కూడా సరిగ్గా యిలాగే ...

చర్చి పదకొండు కొట్టినా ఎవరూ కుదరలేదు.

ఆ చీకటిలో ఆకలిని మోసుకుంటూ నడిచే శవంలా స్మశానం లాంటి కొంపకెళ్లిపోయింది.

ఫలితం -- మధ్యాహ్నం గంజి నీళ్ళకు కరువు.

ఇవ్వాళకూడా నిన్నటిలాగే అయితే...అ..యి..తే..

రాజమ్మకు ఆ పైన ఊహించటానికే భయమేసింది. కనుల ముందు ఆకలి రక్కసికరాళ నృత్యం మెదిలింది. వెన్నెముకలో చలి పుట్టింది.

రాజమ్మ కళ్లు మిలమిల మెరిశాయి.

దూరంగా ఆశ ... తూలుతూ నడిచి వస్తున్న ఆశ...

నడుస్తూ ప్రేలుతూ వస్తున్న ఆశ ... ప్రేలుతూ నాటుసారా వాసనతో కదిలివస్తున్న ఆశ...

కొట్టువాడు బేరగాన్ని చూసి నవ్వు ముఖానికి తగిలించుకున్న సంరంభం..

చీట్లాటాడి, త్రాగి నడిరేయి యింటికొచ్చిన భర్త కోసం -- భార్య బలవంతంగా ముఖాని కతికించుకున్న చిరిగిన చిరునవ్వు

ఆకర్షించాలి ...

ఒకర్నొకరు రక రకాలుగా ఆకర్షించుకుని పాలిష్డ్‌గా మోసం చేసుకోవటాలు -- నటన .. నటన .. అడుగడుగునా జీవితంలో నటన ... డామ్‌యిట్ ... బ్లడీ లైఫ్...

రేపటి ఆకలి రాజమ్మను బొమ్మను చేసి ఆడిస్తోంది.

కనబడకుండా - ఆ బొమ్మనాడించే దారాలను తన గుప్పిట్లో బిగించుకున్న కుళ్లిన వ్యవస్థ...

'వాళ్లు' దగ్గరయ్యారు. సారావాసన గాలిని నింపేసి మల్లెల వాసనలను కప్పేస్తోంది.

రాజమ్మ 'అదోమాదిరిగా' కదిలింది.

రాజమ్మ రాని పొడి దగ్గును 'అదోలా' దగ్గింది.

ఒళ్ళంతా ఓ వింత భంగిమలో 'అదోలా' విరుచుకుంది.

## ఏ రాయైతే నేం?

ఈ
స్వతంత్ర దేశంలో-
ఎదురు తిరిగి ప్రశ్నిస్తే-
గుండెల్లో నుంచి 'బుల్లెట్స్'
మౌనంగా వొదిగి సహిస్తే-
తలలో నుంచి 'బడ్జెట్స్'

-ఏనుగు కిశోర్ బాబు

బేరాన్ని ఆకర్షించటానికి తాపత్రయం. వ్యాపారం ... చీకటి వ్యాపారం ... ఆకలి వ్యాపారం...

'వాళ్ళ' చూపు రాజమ్మ ముఖంపై బడి -- క్షణాల్లో క్రిందికి జారింది.

అవును. రాజమ్మ ఆశించింది కూడా అదే. సరిగ్గా అదే అదే-

తాగుబోతులు చూపులతో మాట్లాడుకున్నారు. క్షణంలో వెయ్యో వంతులో. తడబడుతూ నడుస్తున్న కాళ్లు ఆగిపొయ్యాయి. ఆడగాలిని వాసన బట్టిన సారా శరీరంలో అప్పుడే రక్తం వేడెక్కటం ప్రారంభించింది.

'వత్తావేటి' ఆడకోరిక మాటిడిస్తోంది.

రాజమ్మ తలాడించింది. అదే మహా భాగ్యమన్నట్టు.

'ముందే రేటెంతో సెప్పవే గుంటా... ఆనక పేచీ లెడితే నాకు మా సెడ్డ సిరాకు -'

'ఒకరొస్తారా ... యిద్దరా - ' ఆకలి అడుగుతోంది.

'యిద్దరమైతే కన్‌సెక్సనిత్తాదేమోరా గుంటది -' రెండో తాగుబోతు ఈ జోకుకు పగలబడి నవ్వుతున్నాడు.

'పది -'

'సాల్సాల్లే ... నోర్మూసుకనెల్లు ... నీదగ్గరేటుందని పది రూపాయలొల్లుకుంటామే ... కాకిఛీటానిక్కూడా. కండ లేదొంటిమీద ... ఆ మొగం సూడు మున్సిపాలిటి మురికి డబ్బాలాగుంది...'

నిజమే.

రాజమ్మ అందం ఆరిన దీపం.

దీపం ఆరిన తరువాత శలభాలు రావు మరి!

'ఆకరి మాట ... యిద్దరం కల్సి ఆర్రూపాయిలిస్తాం-'

తాగుబోతులు కదిలారు. రాజమ్మ గుండెలు ఝల్లుమన్నాయి. కళ్లముందు రేపటి ఆకలి కరాళ నృత్యం చేస్తోంది.

'రాండ్రి' - దీనంగా కదిలింది రోడ్డు చీకట్లోకి

ఆ ప్రాంతంలో కాలనీ ఒకటి వెలుగులోకి వస్తోంది. ఇప్పుడు సగం సగం లేచిన ఆ కట్టడాలే -ఎందరెందరు రాజమ్మలకో ఆకలి తీర్చే పడకటింట్లు. సుఖాల పేరుతో రోగాల్ని కొనుక్కునే దురదృష్టవంతులకు ప్రేమనగరులు ...

రాజమ్మ శరీరానికి కట్టిన వెలను చూడడానికిప్పుడు నింగిలో చందమామ కూడా లేడు.

రాజమ్మలాగే నలిగి నలిగి చిరగటానికి సిద్ధంగా వున్న రూపాయి నోట్లు చెమట వాసనలు గక్కుతూ - చేతులు మారాయి.

వాళ్ల 'ఆకలి' తీరింది.

కానీ రాజమ్మ కడుపులో ఆకలి వీరవిహారం చేస్తోంది. దాని ప్రతాపం అక్కడ కాక మరెక్కడ-?!

రాజమ్మ నీరసంగా నడుస్తోంది - చీకట్లో, నిశ్శబ్దంలో శవంలా.



మార్చి 30న జరిగిన పాండిచ్చేరి ఆంధ్ర మహాసభ నూతన భవన ప్రారంభోత్సవాన్ని తిలకిస్తున్న స్థానిక ఆంధ్రులు; ప్రసంగిస్తున్న నాటి విద్యా శాఖ మంత్రి శ్రీ ముద్దు కృష్ణమనాయుడు, ఆంధ్ర మహాసభ అధ్యక్షుడు డాక్టర్ వల్లం వెంకట్రామయ్య, పాండిచ్చేరి ముఖ్యమంత్రి శ్రీ ఫరూక్, అసెంబ్లీ స్పీకర్ శ్రీ కామిచెట్టి, ఆరోగ్య శాఖ మంత్రి శ్రీ కన్నన్, పబ్లిక్స్ వర్క్స్ మంత్రి శ్రీ వైద్యలింగం వేదికపై వున్నారు

ఎక్కడయినా ఎర్ర టోపీ తారస పడుతుందేమో నన్న భయం. తలగొట్టి వెలేస్తాడని కాదు–శరీరా న్నమ్మీ కూడ బెట్టుకున్న ఆ నికృష్టపు పైసల్లో కూడా భాగం పడతాడనీ భయం.

ఇల్లు చేరింది....

నాగరికత తొంగి చూడటానికి, ఆరోగ్యం అడుగు పెట్టటానికి, దర్పం పరామర్శించటానికి, ఐశ్వర్యం రెప్పలు తాటించైనా చూడటానిక్కూడా అసహ్యించుకునేలా వున్నాయి ఆ పరిసరాలు.

ఆ మురికి వాతావరణంలోనే రూపు దిద్దుకుంటున్న కోట్లాది భావి పౌరులు –

ఆ కుళ్ళు పరిసరాల్లో తమ బతుకులు వెళ్ళ బెట్టుకుంటున్న కోట్లాది ప్రస్తుత పౌరులు–

రాజమ్మ కుండలు వెతికింది ఆశగా. ఉట్టి మీదున్న గిన్నె దించుకుంది ఆబగా. పొయ్యి మీదున్న చట్టి మూత తీసింది ఆకలిగా

ఖాళీ...ఖాళీ...ఖాళీ...

నిర్భాగ్యపు బ్రతుకులానే అన్నీ ఖాళీ... అంతటా ఖాళీ...

వచ్చే కన్నీళ్లు దిగమింగి గబగబ నీళ్ళు త్రాగింది. కడుపు నిండా. ఖాళీ కడుపులో నీళ్లు బీద అరుపులు చేస్తున్నాయి కదిలినప్పుడల్లా.

చింకి చాప మీద నగ్నంగా పడుకున్న చంటి దాన్ని కాస్తంత జరిపి – దాని ఒళ్ళు నిమిరింది. పెనంలా కాలుతున్న ఆ పిల్ల ఒంటి మీద – తియ్యని బీద ప్రేమ స్పర్శ. ఆ మూల నేల మీద పడున్నారు పన్నెండేళ్ల పెద్ద పిల్ల, దాన్ని కావిలించుకున్న నాలుగేళ్ల బుడతడు. అందరి మీదా ఆకలి, అనారోగ్యం, అధికారికంగా తాండవిస్తూంది.

కుక్కి మంచంలో మొండి కాళ్లతో పడుకొని, ఆరిపోతున్న దీపం బుడ్డికేసి అత్యంత నిర్లిప్తంగా చూస్తున్నాడు నర్సిమ్ములు. ఆ చూపుల్లో ఏ భావమూ లేదు....ఈ ప్రపంచమే తనది కాదన్న భావం తప్ప. ఆసుపత్రివాళ్లు తమ ఔదార్యం చాటుకోవడానికి ఎంతో ఆర్భాటం చేసి యిచ్చిన 'కఱ్ఱకాళ్లు' మంచం క్రింద మౌనంగా వున్నాయి తమ యజమాని లాగే.

ఆ అవిటి వ్యక్తి రాజమ్మ భర్త.

ఆయన–

నడిరేయి నలిగి నలిగి శవంలా గుడిసెకొచ్చిన కట్టుకున్న భార్యను గుండెల్లో యింకిన కన్నీళ్లతో నిర్లిప్తంగా చూచే అవిటి భర్త –

తమ దాంపత్యం పండించిన పసిపిల్లల ఆకలి కళ్లలోకి సూటిగా చూడలేక నిర్భాగ్యపు బీద తండ్రి.

రాజమ్మ, నర్సిమ్ములు ఒకరినొకరు మౌనంగా చూసుకున్నారు.

రాజమ్మ కడుపులో మండే ఆకటి చిచ్చు నర్సిమ్ములుకు తెలుసు. కానీ – పిల్లలకే చాలీ చాలని గంజి మెతుకులు – నర్సిమ్ములు కడుపులోనూ ఆకటి చిచ్చునే మిగిల్చాయని రాజమ్మకే తెలియదు.

రాజమ్మ జ్వరంతో ఒళ్ళు తెలియని జ్వరంతో ఒళ్ళు తెలియని పసిదాని ప్రక్కలో పడుకుని. అలసటగా కళ్లు మూసుకుంది. ఎంతకు నిద్దుర పట్టలేదు.

నిదుర పట్టని వందల వేల ఆకటి, చీకటి రాత్రుల్లో యిదొకటి!

ధన మదాంధుల గర్వంలా 'గీ'మని కేకేస్తూ – గుడిసెల ప్రక్క రైలు వేగంగా పరిగెడుతున్న శబ్దం.

బీద బ్రతుకులా మౌనంగా పట్టాలు!

నిదుర పట్టని రాజమ్మ మనసు ఆలోచనల పట్టాల వెంట చాలా చాలా దూరం వెళ్లింది.

సంజ రంగులు పడమటి దిక్కుకు వింత సోయగాన్ని పంచి పెడుతున్న చల్లని వేళ.

గువ్వలు గూటికి రివ్వు రివ్వున సాగిపోతున్న రాగాల వేళ.

గత రాత్రి మధుర స్మృతుల్ని మౌనంగా గుండెలో దాచుకుని, ఈ రాత్రికై వేగిర పడుతున్న హృదయాన్ని పదిలంగా కడ కన్నుల దాచుకుంటున్న కొత్తపెళ్లి కూతురు రాజమ్మ తోటలో పని ముగించుకుని లేచింది....

'నిన్ను రెడ్డిగోరు పిలుత్తుండారు –'

'న...న...న్నా...' రాజమ్మ గుండెల్లో తెలియని భయం రెడ్డిగారి గురించి రాజమ్మ విన్నది చాలు – ఆమె బీద గుండెల్లో కలవరం పుట్టించడానికి.

ధనంతో, అధికార దర్పంతో, ఒంటి కొవ్వుతో మదించిన కామందు రాజశేఖర రెడ్డి గారు –తోట మధ్య కొత్తగా కట్టించిన ఖరీదైన గెస్ట్ హవుస్‌లో –పడక్కుర్చీలో విలాసంగా పడుకుని సిగరెట్ కాల్చుకుంటున్నారు.

గుమ్మం దగ్గర – ఎదురు చూస్తున్న గాజుల సవ్వడి.

కానీ – రాజమ్మ బీద గుండె అలజడి ఆ కోర చూపుల కేం తెలుసు – ?

'ఇదిగో – అక్కడే నుంచుంటావేటే – రా – నీకేం భయం లేదు. నీ అందం నా కంటికి నచ్చిందే రాజీ – ఇదిగో ఈ పూటకే కాదు – పెర్మనెంటుగా వుంచేసుకుంటాను – ఆ పాలేరు నర్సిమ్ములు గాడు నీ అందానికి తగినోడు కాదే రాజీ ... రా యిటు –'

ఆ మాటలంటున్నది రాజశేఖర రెడ్డి గాదు – ధనం పొగరు, కులం బలం – అధికార దర్పం –ఒంటి మదం – అలా మాటాడిస్తోంది.

బాటిల్ లోని ఎర్రని ద్రవం మళ్లీ ఓ గ్లాసు వంచుకున్నాడు.

'రా...రాయిటు...రాయే లం...మర్యాదగా రాయే లం....'

రాజమ్మ రెడ్డిగారి మాటలకు వణికి పోతోంది –తుపానుకు చిక్కిన తీగలా.

ఆ చూపుల వేడికి వాడికి గిజ గిజ లాడి పోతోంది. – పులి నోటికి చిక్కిన మేకలా.

పులి పడక కుర్చీ నుండి లేచింది. పంజా విప్పింది. మేక మీద గబుక్కున దూకింది.

భయంతో వణికి పోతున్న రాజమ్మ కళ్ల ముందు నర్సిమ్ములు మెదిలాడు. తీయని మొగుడు ప్రేమ మనసులో కదిలింది. రెడ్డిగారి కౌగిలి కాలనాగై చుట్టుకొని కాటు వేయించుకున్న మంగమ్మ మెదిలింది. చెరువులో దుమికి కుళ్లను కడుకున్న రంగమ్మ మెదిలింది. కట్టుకున్న వాడికి, కన్న



మధిర అధ్యయన వేదిక సాహితీ సాంస్కృతిక సంస్థవారు ప్రదర్శించిన 'కవన విజయం' సాహితీ రూపకంలోని దృశ్యం


గలగలా గోదారి

పశ్చిమ గోదావరి కథలతో

ప్రముఖ రచయిత

'భైరవయ్య' శీర్షిక

పునః ప్రారంభం!

వాళ్లకూ దూరమై పిచ్చిదయిన సావిత్రి మెదిలింది.

మంగమ్మ ... రంగమ్మ ... సావిత్రి...

తనూ మరో మంగమ్మ, రంగమ్మ, సావిత్రి కాకూడదు ... కా...కూ...డ...దు.

అంతే!!!

నడుముకు కట్టుకున్న కొడవలి సర్రున లాగింది.

రుద్ర కాళియై కండ్ల చంద్రడ నిప్పులు కురిపించింది.

అనుకోని, కలలో కూడా ఊహించని ఈ సంఘటనకు రెడ్డిగారు ఖంగు తిన్నారు. బీద జనంలో లొంగుబాటు తప్ప తిరుగుబాటు చూడని కామందుకు కాళ్లు వణికాయి.

పులి పంజా ముడిచి పడక కుర్చీలో కూల బడింది.

అవును. అది పులి కాదు. కేవలం కాగితం పులి.

రాజమ్మ తిరిగి చూడకుండా ఉరుకులు పరుగుల మీద గుడిశెకొచ్చి పడింది. రాజమ్మకు యింకా గుండె దడ తగ్గనేలేదు. తను ధైర్యం చేసి కొడవలి తీయకుంటే – 'అమ్మో ... తన బ్రతుకు బండ లయ్యేది. నర్సిమ్ములు మావ కన్నెయం జర్గి పోయేది...'

'ఈ సంగతి మొగుడికి జెప్పటమా ... మానటమా'– చెపితే ఒక బాధ! చెప్పకుంటే మరొక బాధ...

ఎంత రాత్రి గడిచినా నర్సిమ్ములు గుడిశెకు

## తెలియజేస్తున్నారు

**24-4-87** సంచికలో 'అపార' తెలుగు పేత అని ప్రకటించిన కవిత 'మోదన' శ్రీనివాస్ రాయప్రోలు రచనకాదని, అది ఎ.వి. అప్పారావు స్వీయ రచన అని, పొరబాటున తాను అలా రాయడం జరిగిందని అప్పారావుగారు ఏలేశ్వరం నుంచి తెలియచేస్తున్నారు.

—ఎడిటర్

రానేలేదు. ఈ పాటికి రావసిందే. రాజమ్మ మనసు కీడును శంకిస్తోంది.

'రెడ్డి గోరి పొలం కాడే మాసూలుకు కాపలున్నాడేమో....!' మళ్లీ అదే మనసే తనకు తానే సర్ది చెప్పుకుంటోంది.

కాపలాలు, కష్టాలు బీదలవి! ధాన్యాలు, దర్జాలూ కామందులవి!!

రాజమ్మ నర్సిమ్ములు కోసం అలా ఎదురు తెన్నులు చూచి చూచి.. అలసిన మనసూ, శరీరమూ నిద్రలోకి జారుతున్నాయి.

అర్ధరాత్రి పల్లెమాటు మనిగినవేళ– ఎవరో రాజమ్మను హఠాత్తుగా పెడరెక్కలు విరిచికట్టారు. క్షణంసేపు రాజమ్మ పీడకలేమోననుకొంది. కాదు... కాదు... భయంకర వాస్తవం.

ఎవరు.... ఎవరు....

దీపం 'వుఫ్' మని ఊదారు. చీకటి ... కారు చీకటి.

అమానుషంలాటి, అత్యాచారం లాటి కటిక చీకటి.

మరుక్షణం రాజమ్మ నోట గుడ్డలు కుక్కారు. అవుడు ఎలుగు బంటు బయట కెళ్లి – బయటి వులి లోపల కొచ్చింది.

దారుణం...మహా దారుణం ... అమానుషం ... రాక్షసం... మానవ జాతి చరిత్ర సిగ్గుతో తల వంచుకోవాల్సిన దౌర్భాగ్య క్షణం...

ధనం దోచుకుంది బీదత్వాన్ని!

దారుణం...మహా దారుణం ... అమానుషం ... రాక్షసం... మానవ జాతి చరిత్ర సిగ్గుతో తల వంచుకోవాల్సిన దౌర్భాగ్య క్షణం...

ధనం దోచుకుంది బీదత్వాన్ని!

దౌర్జన్యం దోచుకుంది అసహాయతను!!

మదం కొల్లగొట్టింది మాన ధనాన్ని!!

పురుషాహంకారం కాటేసింది స్త్రీత్వాన్ని!!!

రాజమ్మ ఆ క్షణంలో నిజంగా నిస్సహాయురాలు .. అబల.

రాజమ్మ ఆ క్షణంలో నిజంగా నిస్సహాయురాలు .. అబల.

చరిత్రలో మరో వుట రక్త పంకిలమయింది.

సిగరెట్ వెలిగించాడు విలాసంగా.




'వెలువడింది'

ఆంధ్రజ్యోతి పాఠకులను సీరియల్‌గా
వారం వారం ఉర్రూతలూగించి
ఉత్కంఠతతో చదివించిన
కొమ్మూరి వేణుగోపాలరావు
అద్భుత రచన
'నెత్తుటి బొట్టు' ..... 30.00
మీ సొంత లైబ్రరీకి
వన్నెతెచ్చే నవల!
డీలక్స్ పబ్లికేషన్స్
విజయవాడ -2

nani..

ఇన్నోవేషన్స్‌లో
V.I.P. సూట్ కేస్ కొనండి!
బ్రీఫ్‌కేస్ ఉచితంగా పొందండి!
లేదా అత్యధిక డిస్కౌంట్ పొందండి

manju

విజయవాడ షోరూమ్స్:
* వల్లపల్లి బంగళా, గవర్నరుపేట, ఫోన్: 64024
* బీసెంట్ రోడ్, గవర్నరుపేట
* పోస్టాఫీసు ఎదురుగా, వన్ టౌన్, ఫోన్: 75119
* గుంటూరు: బ్రాడీపేట, మెయిన్ రోడ్, ఫోన్ : 32103
* విశాఖపట్టణం: 29&30, టి.ఎస్.ఆర్. కాంప్లెక్స్, స్టేషన్ రోడ్, ఫోన్:61896
* విజయనగరం: 2 అండ్ 3, బాలాజీ కాంప్లెక్స్, ఎం.జి. రోడ్
* రాజమండ్రి : వెజిటబుల్ మార్కెట్ సెంటర్, మెయిన్ రోడ్, ఫోన్:4696
ఎల్.ఐ.సి. ఆఫీసు ఎదురుగా, మెయిన్ రోడ్
హైదరాబాద్ షోరూమ్స్:
* రిడ్జ్ హోటల్ రోడ్, ఆదర్శనగర్, ఫోన్ : 233655
* పోస్టాఫీసు ఎదురుగా, చిక్కడపల్లి
* గ్రామర్ స్కూల్ ఎదరుగా, అబిడ్స్

ఆ వెలుగులో పంజా విప్పిన పులి..రా..జ..శే..ఖ..ర..రె..డ్డి!

పులి రాజమ్మ కేసి ఓ చూపు విసిరింది. ఆ చూపు –

మేకను కర్కశంగా చీల్చి చెండాడి చంపి కసి తీర్చుకున్న పులి లాటి చూపు.

తిరుగుబాటును బలవంతంగా లొంగదీసుకుని గర్విస్తున్న విషపు చూపు.

ఎదురుగా నేలమీద దిగంబరంగా, దీనంగా, కొల్లగొట్టబడిన స్త్రీత్వంలా, పురుషాహంకారానికి బలి పశువులా – నిర్భాగ్యురాలు రాజమ్మ!

పులి వెళ్లిపోయింది పగదీర్చుకుని.

రాజమ్మకు దు:ఖం ఒక్కసారిగా కట్టలు తెంచుకుంది. అయినా – ఎగజిమ్ముకుని వస్తున్న దు:ఖోద్వేగము నోటకుక్కిన గుడ్డల వెనుక ఆగక తప్పింది కాదు.

ఇవుడో మరు క్షణంలోనో నర్సిమ్ములు వస్తాడు.

జరిగిన దారుణం కళ్ళ ముందు చూసి–గుండె మండి–నిజంగా ఉగ్రనరసింహుడై పోతాడు. పగబట్టిన వీరునిలా తిరగబడతాడు.

కానీ–

గొర్రె కొండను ఢీకొంటే ఫలితం ?

రాజమ్మలో దు:ఖం, తన పరిస్థితికి అవమానం.. నర్సిమ్ములకు ఏమవుతుందోనన్న భయం ... తన బ్రతుకు యిలా బండలయినందుకు బాధ ... దిగులు .. కసి . కోపం ..

రాజమ్మ ఏడ్చి, ఏడ్చి పడిపొయ్యింది అలానే అర్ధనగ్నంగా. అలానే నిస్సహాయంగా. అలానే బలి పశువుగా .....

తెల్లవారింది.

తొలి వెలుగు రాజమ్మ బలైన దారుణాన్ని క్షణాల్లో ఊరందరికీ చెప్పింది.

మలివెలుగు ఆ దారుణంతో పాటు మరో దారుణాన్ని మోసుకొచ్చింది.

రాజమ్మకు జరిగిన అన్యాయానికి, అమానుషానికీ కడుపు మండి – గుండె రగిలి – ఉగ్ర నరసింహుడై రెడ్డిగారి యింటి మీదకురికిన నర్సిమ్ములును ... రెడ్డిగారు 'మెపుడు కుక్కల్నీ' కట్టిపడేసి– కొరడాతో చర్మం చిట్లేలా, రక్తం కాల్వలు కట్టేలా చావబాది–ఇంకా కసిచావక జుట్టూ, మీసం గొరిగించి గాడిద పైన ఊరేగించారని.

ఆ క్షణంలో–

అన్యాయానికి కడుపు మండినా–ఎన్నో బీద గుండెలు కన్నీళ్లు దిగమింగుకున్నాయి. పొంగులెత్తే రక్తం – సంఘటిత శక్తి లేక – కేవలం పిడికిళ్లు పిసుక్కున్నాయి.

ఆ రాత్రి–

ఊరంతా మాటుమనిగిన వేళ–

సరిగ్గా గతరాత్రి అన్యాయం రెక్కలు విప్పి ప్రళయ నృత్యం చేసిన వేళ–

ఒక నిండు జీవితం బలిపశువుగా మారిన వేళ–

సరిగ్గా అదే వేళకు–రాజమ్మ, నర్సిమ్ములు ఊరొదిలేశారు తరగని కన్నీళ్లతో, మరువలేని అవమానంతో తిరిగిరాని మానధనంతో



ఇటీవల వరంగల్ వైశ్య భవనంలో సుప్రసిద్ధ ధ్వన్యనుకరణ సామ్రాట్ డాక్టర్ వేరెళ్ళ వేణుమాధవ్ చిత్రపటాన్ని ఆవిష్కరిస్తున్న వరంగల్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు శ్రీ రామిని మృత్యుంజయలింగం

విరిగిన బ్రతుకు బండిని గతుకుల బాటలో లాగుకుంటూ పట్నం చేరుకున్నారు.

నర్సిమ్ములు రిక్షా యెక్కాడు.

రాజమ్మ – తనను వెంటాడే – వేటాడాలని చూసే మగచూపుల్ని జాగ్రత్తగా ఎదుర్కొంటూ రెక్కలు ముక్కలు చేసుకుంది.

అర్ధాకలితో సరిపెట్టుకోకతప్పని కరకు పగళ్లతో–

పస్తులతో ఎప్పటికీ తెల్లవారని కాళరాత్రులతో–

అనారోగ్యం శరీరాన్ని మౌనంగా కొరుక్కుతిన్న నెలలు – సంవత్సరాలతో – కాళ్లు విరిగిన కాలం క్షణమొక యుగంలా....... పదేళ్లు తిరిగింది.

ఈ పదేళ్లలో –

రాజమ్మ నలుగురు పిల్లలకు తల్లయ్యింది.

ఆకలీ పెరిగింది .. అవసరాలూ పెరిగాయి. కానీ ఆదాయం పెరగలేదు. అందుకే –

రెండు పూటల తిండి – ఒంటి పూటకూ,

గంజి మెతుకులు – గంజి నీళ్లకూ,

ఇరుకువాడ నుంచి – మురికివాడకూ –

ఇదీ పదేళ్లలో రాజమ్మ, నర్సిమ్ముల ప్రగతి.

....... అప్పుడప్పుడు విడిచి .. విడిచీ వస్తున్న జ్వరం – వరుసగా నాలుగు రోజులుగా కుక్కిమంచంలో పడేసింది నర్సిమ్ములును.

ఏరోజుకారోజు రిక్షా చక్రం తిరుగుతునే తప్ప – బ్రతుకు చక్రం తిరుగని బీదబ్రతుకులు వరుసగా నా .. లు .. గు రోజులు మంచమెక్కితే – యింకేముంది ?

'ఇయ్యాల కొంచం నెమ్మదిగున్నాది .. రికిసా యేత్తానే–' నీరసంగా లేచి, కుక్కి మంచంలోంచి దిగాడు నర్సిమ్ములు. తల కాస్తాంత తిప్పినట్లయ్యింది.

భార్యగా వారించాలని వున్నా, మరింత విశ్రాంతి తీసుకోమన్లి చెప్పాలని వున్నా–ఆకలితో అలమటించే నలుగురి పిల్లల తల్లిగా'వద్దని'చెప్పలేకపోయింది.

– ఆకలికి తోడు రెండో పిల్లకు జ్వరం – నాల్గోవాడికి విరేచనాలు .. వాళ్ల మందు .. మాకులకూ పైసలు కావాలి.

ఆకలీ, అవసరమూ నర్సిమ్ములును నీరసంతో కూడా రిక్షా యెక్కించాయి !

అదే ఆకలీ .. అవసరమూ రోగిష్టి పిల్లలను నిర్దయగా వదిలి రాజమ్మనూ పనిలోకి పంపించాయి!

ఐదంతస్తుల హోటల్ మేడ దగ్గర యిసుక తట్టలు మోసే పనికి వెళ్లింది రాజమ్మ – మిగతా ముగ్గురు పిల్లల్నీ పూరి గుడిసెనూ, ఆకలినీ, అనారోగ్యాన్ని పెద్దపిల్ల సంరక్షణకు వదిలేసి

మేస్త్రీ 'మగ కోరికను'సుతారంగా తిరస్కరించినందులకు, అహం దెబ్బతిని – రాజమ్మ రక్తమాంసాలు తింటున్నాడు పనిపేరుతో

నిప్పులు చెరిగే మధ్యాహ్నం వేళ, గుండెలు మండే కబురు మోసుకొచ్చాడు ఆదెయ్య.' ఇగో రాజమ్మోవ్! గోరం జరిగిపోనాది తల్లీ– ! వోవరు బిడిజి డౌనెల్ల మన నర్సిమ్ములు రిగిసా పట్టుదప్పి –యెదరగుండా జోరుగా వత్తున్న లారీకసి గుద్దేసిండు– యెవరో దర్మపెబువులు పెద్దాసుపత్తిరికి తీస్కెల్లినారు – నేనిటు వురికి వచ్చినానే తల్లీ – '

'ఆ !!!'

రాజమ్మ ఇసుక గంప జారిపోయింది. తలనిండా, చిరిగిన చీరనిండా యిసుకే. నీరసంగా కుక్కి మంచం దిగిన నర్సిమ్ములు మెదిలాడు. రక్తపు మడుగులో మాంసపు ముద్దగా మారిన కట్టుకున్నవాడు మనసులో కదిలాడు.

రాజమ్మ పిచ్చిగా ఏడుస్తోంది. ఏడుస్తూ పరగెడుతోంది ఆస్పత్రికేసి

దిక్కులేని రాజమ్మ. ఏ దిక్కూ తోచని పిచ్చి తల్లి రాజమ్మ.

ఏడుస్తూ దయనీయంగా పరిగెడుతున్న తల్లి వెంట – బిక్క మొగాలతో, వెక్కిళ్లతో ఆ బీద తల్లి సంతానం.

రిక్షా చక్రం తిప్పి – సంసార శకటాన్ని యీడ్చే నర్సిమ్ములు – రెండు కాళ్లు విరగ్గొట్టుకొని – రెండు నెలలు ఆస్పత్రి మంచ మెక్కాడు.

ఆరు ఆకలి కడుపులు –

ఒక్కొక్క కడుపులో లావాలను చిమ్మే అగ్ని పర్వతాల్లా ప్రజ్వరిల్లే ఆకలి. కానీ – ముక్కలు చేసుకునే రెండు రెక్కల్లో ఓ రెక్క శాశ్వతంగా విరిగింది. అయినాసరే – బ్రతకాలి ! బ్రతకాలి !! బ్రతకాలి !

ఎలా ? ఎలా ? ? ఎ .. లా ?

అప్పుడే –

రాజమ్మ రాజేశ్వరయింది.

చిరుగు చీరల రాజమ్మ టెరిలిన్ చీరల రాజేశ్వరయ్యింది.

చెమట వాసనలు సెంటు వాసనలుగా మారాయి.

కలిమి కలిగిన కామందు కన్నుమిన్ను గానక రమ్మన్నందుకు – కాళికావతారియై కొడవలెత్తిన

రాజమ్మ – రాజేశ్వరిగా మారి కాసులకు శరీరాన్ని అమ్ముకుంటోంది.

పూరిగుడిశె – మొగుడు – పిల్లలు – ఆకలి – అనారోగ్యం – కూలిబతుకు తప్ప మరోలోకం తెలియని రాజమ్మ – రాజేశ్వరిగా 'రంగనాయకమ్మ కంపెనీ' లో జీవితానికి మరో అంచు చూస్తోంది.

సమాజంలో నిత్యం అడుగడుగునా జరుగుతున్నట్లుగానే – శరీరాలకు విలువ కడుతున్న ఆ కంపెనీలోనూ అణువణువునా దోపిడియే.

క్షణం క్షణం హింస – – వర్ణన కందని మానసిక వ్యధ . . కుళ్లు . . కంపు.


అక్కడ నడత, నగువు, తనువు .. సర్వం కృత్రిమం. ఆ జీవితమే కృత్రిమం.

ఈరెండు నెలల్లో రాజేశ్వరి – ముప్ఫైేళ్ల రాజమ్మ కంటే వేల రెట్లు జీవితాన్ని చదివింది. కానీ – గుండె లోతుల్లో రాజమ్మగానే మిగిలింది.

తను ఆస్పత్రి మంచమెక్కిన తర్వాత సంసారం యెలా గడుస్తున్నదీ అని నర్సిమ్ములు నోరువిప్పి అడగనూ లేదు – రాజమ్మ పెదవి విప్పి చెప్పనూ లేదు.

కానీ – మారుతున్న రాజమ్మ రూపమే అడగని ప్రశ్నకు చెప్పని జవాబు.

నర్సిమ్ములు కర్రకాళ్లతో గుడిసెకు వచ్చాడు. ఇపుడు నర్సిమ్ములుకు ఏ పనీపాటా లేదు. ఏ మాటా మందలింపు లేవు. ఏ నవ్వూ ఏడుపూ లేదు




నిశ్శబ్దం – నిర్లిప్తత. భావరాహిత్యం – శూన్య దృక్కు.

కాలం బరువుగానే మరింత ముందుకు జరిగింది.

ఇపుడు రాజమ్మ రాజేశ్వరి కాదు – వట్టి రాజమ్మే.

స్థలం రంగనాయకమ్మ కంపెనీ కాదు – క్రీనీడల్లో రోడ్డుప్రక్క.

రాజమ్మదిపుడు మగచూపుల్ని నిలవేసే అందం కాదు. ఆకలి కోరికలకు చిక్కిన రూపం.

అందం లేదు. ఆరోగ్యం లేదు. శాంతి లేదు. సుఖం లేదు.

ఉన్నదల్లా ఒక్కటే. ఆకలి . . ఆకలి.

ఆరుగురినీ వేటకుక్కలా తరుముతూ నిర్దాక్షిణ్యంగా వెంటాడుతున్న ఆకలి. . . . . . . . . .

రాజమ్మ ఆలోచనలతో అలసి సొలసి మూగన్నుగా కన్నుమూసింది. పాపం ఆ కలత నిద్రలోనే ఆ జీవికి కాస్తంత విశ్రాంతి.

'ధన్___'

బూటుకాలి తోపుకు గుడిసె తడికవాకిలి ఫెళ్లున వూడిపడింది. రాజమ్మ హఠాత్తుగా కన్ను తెరిచింది.


ఎదురుగా రెండు ఎర్ర టోపీలు – – ఎర్ర టోపీల క్రింద కాఖీ బట్టలు.

'రాయే లం . . . బోజోరుగా మారానిలా పడుకున్నావ్ –'

'లెగులెగే పోకిరి లం . . అట్టా సూస్తావేమే. పత్తిత్తులా–'

ఎర్ర టోపీలు ఆనందంగా బూతులు తిడుతున్నాయి.

రాజమ్మ జీవితంలోనూ యిది మామూలయి పోయింది. రాజమ్మ రోడ్డుప్రక్క తన శరీరాన్నమ్మి సంపాదించుకున్న ఆ 'నికృష్టపు సొమ్ములో' – మహారాజుల్లా భాగం పడుతూనే అప్పుడప్పుడూ యిలా వచ్చి స్టేషనుకు తీసుకెళ్లి – దొంగ కేసులు బనాయించి. కోర్టులకు లాక్కెడుతుంటారు. అలా



వాళ్లు కేసులు చూపేలని చట్టమట.

ఆ చట్టానికి యిలా ఎందరెందరో రాజమ్మలు బలి !

పిల్లవాడు లేచి ఏడుపు లంకించుకున్నాడు. రాజమ్మ తల్లి గుండె కరిగింది. గభాలున లేచి వాన్ని గుండెల కదుముకుంది. బీదతల్లి మనసు ఆ స్పర్శకు పులకించింది.

'పిల్లనాయాలి మీద అంత పేముండేదానవు – రోడ్డు కెందుకెక్కినావే గుంటా – 'కాఖీ చొక్కాల వికవికలు – ఎర్ర టోపీల పక పకలు.

రోడ్డెక్కింది ఆ కన్నతల్లికి ప్రేమ లేక కాదు – తను కన్నవారి ఆకలి చూడలేకని ఆ టోపీలకు వివరంగా చెప్పినా అర్థం కాదు... అర్థం చేసుకోరు.

రాజమ్మ పోలీసులతో బయటకు నడిచింది. నడుస్తూ కుక్కి మంచంలో పడుకున్న అవిటి భర్తకేసి చూసింది.

నిశ్శబ్దంగా చూస్తున్న శూన్యం నిండిన ఆ కళ్లలో ఏదో తడి.

రాజమ్మకు గుండె కదిలింది ఆవేదనతో అనురాగంతో కన్నీళ్లతోనే పిల్లలకూ భర్తకూ వీడ్కోలు చెప్పి తడబడే అడుగులతో – కాఖీ దుస్తుల నడుమ నిర్లిప్తంగా నడచింది.

కటకటాలు .....

ఇనుప కటకటాలలో వెనుక రాజమ్మలు మంగమ్మలు, సీతమ్మలు, అనసూయలు.... ఒక్కొక్కరికి ఒక్కో చరిత్ర వుంది. వినేవాళ్ల గుండెలు – రాతివైనా సరే కరిగించగల దయనీయగాథ వుంది.

దోపిడికి, దౌర్జన్యానికి గురైై చరిత్ర పుటలకెక్కని దీనగాథ వుంది.

సంఘటనలు వేరువేరుగా వున్నా, పుట్టి పెరిగిన గడ్డలు దూర దూరంగావున్నా – అందరి జీవితాలకూ ఓ సంబంధం వుంది. అందరి కథలకూ ఓ అనుబంధం వుంది.

ప్రారంభం ఏదైనా అన్ని కథలకూ ముగింపు ఒక్కటే.

ఆకలి .. ఆకలి.. తీరని ఆకలి.

కాళ రాత్రి తెల్లవారింది.

కోర్టులో ఎవరెవరు ఏ అబద్ధాలు దేవుడి పేరు మీదుగా చెప్పాల్సింది పోలీసు స్టేషన్లో రిహార్సల్సు జరిగాయి. అలా చెప్పమని ఎదురు తిరిగితే – ? ఏమవుతుందో వారందరికీ తెలుసుకాబట్టి ఎదురు తిరగరు. అది అంతే !

పోలీసు వ్యాను కోర్టుకు చేరింది.

వరుసగా బోనెక్కారు. పవిత్రమైన న్యాయస్థానంలో – స్టేషన్లో చేయించిన రిహార్సల్సు బుద్ధిగా, పొల్లుపోకుండా ఒప్పచెప్పారు.

న్యాయమూర్తి ఆశ్చర్యంగా విన్నారు.

తీర్పు – ఒక్కొక్కరికి పదిరోజులు జైలుశిక్ష.

తీర్పు విని ఎవ్వరూ గుండెలు బాదుకోలేదు. కనీసం ఏడవనూ లేదు. పోనీ సంతోషించారా ? వారి జీవితాల్లో ఏడుపుకూ నవ్వుకూ మధ్యనున్న సరిహద్దు చెరిగి చాల కాలమయింది.

కోర్టు ఆవరణలో తలవంచుకు నిలబడ్డారు.

చుట్టూ జనం. నవ్వులు. వెక్కిరింతలు. కారుకూతలు.. బూతులు.. రోత జోకులు. వారెటువంటివారో మధ్యన తలవంచుకు నిలబడ్డ వారందరికీ బాగా తెలుసు. కాని వారు గట్టుమీదనున్నారు.

రాజమ్మ మనసులో గుడిశె, పిల్లలు, అవిటి భర్త మెదిలారు.

కళ్లు చెమరాయి. కన్నీరు తుడుచుకుని వ్యాను ఎక్కుతూ అటు చూసింది. ఎదురుగుండా మనస్సును కలచివేసే భయంకర దృశ్యం.

కాళ్లూ వేళ్లూ చేతులూ ముఖమూ వికృతంగా తినేసిన కుష్ఠు...

అసహ్యం ... చీదర... రోత.

జనం ఛీ ఛీ అంటూ చీదరించుకుంటుంటే – ఆకలి కోరలకు చిక్కి అడుక్కుంటున్నారు.

'వారెవ్వరో' రాజమ్మకు తెలుసు. మంగమ్మకూ, సీతమ్మకు, అనసూయమ్మకూ తెలుసు.

పదేళ్ల క్రితం రంగనాయకమ్మ కంపెనీలో...

ఐదేళ్ల క్రితం చీకటి వెలుగుల క్రీనీడల్లో...

ఇపుడు ఈభయంకర రోగంతో జీవచ్ఛవాల్లా..

రేపు. రేపు.. నికృష్ట శవాలుగా కుళ్లి.. కుళ్లి నడిరోడ్లపై దిక్కులేకుండా... అందరి గుండెలూ భయంతో గుబగుబలాడాయి.

రేపు.. రేపు.. తామూ అలానే .. అ.. లా.. నే..

ఊహకీ .. కేవలం ఊహకీ సుడిగాలిలో ఒగుడాకులా వణికిపోయింది రాజమ్మ.

వ్యాను జైలు కేసికదిలింది. జైల్లో పది రోజులు..

జైలు బయట పదిరోజులు గుడిశెలో ఐదు ఆకలి ప్రాణులు –

కొరుక్కుతినే రక్కసి కోరల ఆకలికి బక్కచిక్కిన శరీరాల్ని ఆహుతి చేసుకుంటూ ఐదు జీవులు –

లేదా ? లేదా ?? ఆ జీవుల ఆకలి తీరేదారే లేదా.

లేదా – ??

ఉంది !!

రాజమ్మ పెద్ద కూతురి వయస్సు పధ్నాలుగు.

అవునవును.. ప. ధ్నా.. లు.. గు.

ఆ కుటుంబం ఆకలికి ఆహుతి కాకుండా వుంచటానికి ఆ వయస్సు చాలదూ ?!

చాలు !!!

●

## ఎండాకాలంలో ఒక ఊరు

గాలి ఆడదు
చెమట ఆరదు
ఈ ఆరుబయలు కారాగారంలాంటి ఊళ్ళో
ఊపిరి పీలుస్తున్న (న్నా)
గొంతును ఇలా అదృశ్యంగా
పిడికిట్లో బిగించేస్తున్న దెవరు?

తల కొండ మీంచి
ధారలు ధారలుగా ఈ క్షార జలపాతాలు
పచ్చి మట్టి ముద్దలా శరీరమంతా
మండే ఎండకు పరాధీనమై
జీవచ్ఛవంలా పడివుండడం...!

ఇక్కడి నదుల్లో
ఇసుక మహా ప్రవాహంలా
నీరేమో భూగర్భంలోకి పారిపోయింది
మంచినీళ్ళ కోసం పరుగెత్తే కాళ్లు
ఎడ్లబండ్లు
యేటి వొడ్డున కొనసాగే జీవన సమరంలో
తరతరాల పల్లె చరిత్ర
పీత వడకలతోనే గాలి పీలుస్తుంటే—
ఈ గాలి ఎంతకూ ఆడదు

—చెమట ఆరదు

అర్ధరాత్రి ఉధృతంగా ఊగే వడగాడ్పు
వచ్చే నిద్రను చెదరగొట్టే అదరగొడుతుంది
అప్పడే ఈ గాలి ఆడుతుంది
ఈ చెమట ఆరుతుంది

—నిఖిలేశ్వర్

డాక్టర్ కొత్త రవీంద్రబాబు
నవలిక
మా మంచి మాస్టారు
వస్తుంది త్వరలో